SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 22 నవంబర్ 2021

జల ప్రళయంతో దెబ్బ తిని కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలబడాలి

*** రాష్ట్రంలో దురదృష్టకర పరిస్థితులు ఉన్నాయి**

*** ప్రభుత్వం నుంచి కనీస స్పందన కరవైంది**

*** ప్రజల కడగండ్లకు స్పందించే తత్వం లేదు**

*** నాడు తిత్లీ తుపానుతో శ్రీకాకుళం ప్రజలు అల్లాడితే... విజయనగరంలో పాదయాత్ర చేశారు**

*** వారి ఆలోచనా విధానం ఏమిటో అప్పుడే తెలిసింది**

*** వరద ప్రభావిత ప్రాంతాల్లో జనసేన పక్షాన రెండు విడతల పర్యటన**

*** వరద బాధితులకు భరోసా ఇద్దాం**

*** వరద నష్టంపై టెలీ కాన్ఫరెన్స్ లో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్**

కడప, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు జిల్లాల్లో వరదలు, భారీ వర్షాలతో సంభవించిన విపత్తు మూలంగా ప్రజా జీవితం ఎంతగా కడగండ్ల పాలైందో తెలుసుకొంటుంటే హృదయం కలచి వేస్తోందని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు చెప్పారు. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా నిలిచి సాయం అందించాల్సిన తరుణమిది అన్నారు. కష్టకాలంలో ప్రభుత్వం మన కోసం నిలబడింది అన్న భావన కూడా ప్రజల్లో కల్పించలేక పోతోందని స్పష్టం చేశారు. పార్టీ తరఫున రెండు విడతలుగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మొదటి విడత పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పర్యటించి జరిగిన నష్టంపై అంచనాలు రూపొందిస్తారని, రెండో విడత తాను క్షేత్ర స్థాయిలో నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటిస్తానని తెలిపారు. బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు ప్రజల పక్షాన నిలుస్తామని చెప్పారు. ఆదివారం భారీ వరదలు, వర్షాలతో తీవ్రంగా ప్రభావిత జిల్లాలైన కడప, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాల నాయకులు, పార్టీ పి.ఎ.సి. సభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు, నష్టం తీవ్రతపై సమీక్షించారు. అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. "ప్రకృతి విపత్తులు చాలా ఇబ్బందికరమైనవి.. విపత్తులను ఆపలేం కానీ స్పందించే తీరు మాత్రం ప్రభావవంతంగా ఉండాలి. దురదృష్టం ఏమిటంటే ప్రజలు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం నుంచి కనీస స్పందన కరవయ్యింది. ఈ ప్రభుత్వం ఏమీ చేయలేని పరిస్థితిలో ఉంది. తిత్లీ తుపాన్ సంభవించి శ్రీకాకుళం జిల్లాలో 10 లక్షల మంది ప్రజలు రోడ్డున పడితే, నాడు పక్క జిల్లా విజయనగరంలో పాదయాత్ర చేస్తున్న నేటి ముఖ్యమంత్రి నాటి ప్రతిపక్ష నాయకుడు బాధిత ప్రాంతాల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఇది వారి ఆలోచనా విధానాన్ని తెలియచేస్తోంది.

*** వాలంటీర్లను ఎన్నికల కోసమే పని చేయించుకొంటున్నారు**

ఒక్కసారిగా విరుచుకుపడిన వరదల్లో గల్లంతైన వారు ఎక్కడో ఒక చోట క్షేమంగా ఉండాలని అందరం ఆశిద్దాం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రాయలసీమ ప్రాంతంలో 100 సంవత్సరాల్లో రికార్డు కానంత వరద ప్రవాహం వచ్చిందని నీటిపారుదల శాఖ నిపుణులు చెబుతున్నారు. పాదాలు కూడా తడవని పాయలు 20 అడుగులకు పైగా ఉధృతితో ప్రవహించాయి. ఆస్తి నష్టం, పశు నష్టం, విలువైన వస్తువులు, వాహనాలు, వ్యవసాయ సామాగ్రి నష్టం ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేకపోతున్నాం. నివర్ తుపాను వాటిల్లినప్పుడు కేవలం పంట నష్టం మాత్రమే వాటిల్లింది. ఇప్పటి నష్టం అంచనాలకు అందడం లేదు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల పక్షాన నిలబడేందుకు జనసేన పార్టీ తరఫున దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు వెళ్దాం. ఏదో తూతు మంత్రంగా వచ్చి వెళ్లే చందంగా కాకుండా రెండు విడతలుగా పార్టీ తరఫున పర్యటించి పూర్తి స్థాయిలో పోరాటం చేద్దాం. మొదటి విడత పీఏసీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పర్యటిస్తారు. ఆయన పర్యటన తర్వాత ఏ జిల్లాలో ఎంత నష్టం వాటిల్లిందో ఒక అంచనాకు వచ్చిన తర్వాత బాధితులకు న్యాయం జరిగే వరకు వారి తరఫున నిలబడదాం. ప్రభుత్వ సహాయక కార్యక్రమాలు ఎలా ఉన్నాయి. ఎంత పరిహారం ప్రకటించారు అనే అంశాల మీద ఒక అంచనాకు వచ్చిన తర్వాత బాధితుల పక్షాన నిలబడదాం. ప్రజల డబ్బుతో వాలంటరీ వ్యవస్థను స్థాపించారు. ఇప్పుడు ఆ వ్యవస్థ కేవలం ఎన్నికల కోసం మాత్రమే పని చేస్తోంది. వాలంటీర్ వ్యవస్థతోపాటు వ్యవస్థలన్నింటినీ ఎలక్షనీరింగ్ కోసం పని చేయించుకుంటున్నారు. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న వాలంటీర్లే సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలి. ఏ అధికారం లేకపోయినా జనసైనికులు ముందుకు వచ్చి సాయం చేయగలిగే పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రభుత్వ ఖజానా నుంచి జీతాలు తీసుకుని పని చేసే వాలంటీర్ వ్యవస్థ ఎందుకు పని చేయడం లేదు? జనసేన పార్టీ తరఫున ఎవరి స్థాయిలో వారు సాయాన్ని కొనసాగించండి.

*** ఫించ ప్రాజెక్ట్ పరిస్థితిని జనసేన ముందే చెప్పింది**

తిరుపతిలో ఇంత స్థాయి నష్టం కలగడానికిగల కారణాల్లో చెరువులను కబ్జా చేయడమే. విషయాన్ని తిరుపతి జనసేన నాయకులు స్పష్టంగా చెప్పారు. ఆ అంశం దగ్గర నుంచి ఫించ డ్యామ్ ముంపు గ్రామాల వరకు ప్రజలకు ఎంత నష్టం వచ్చింది అనే అంశాల మీద కూడా పర్యటనల్లో అధ్యయనం చేద్దాం. ఫించ ప్రాజెక్ట్ ప్రమాదకరంగా ఉందని జనసేన ముందుగానే చెప్పింది. పార్టీ నాయకులు ఈ విషయాన్ని అధికారులకు కూడా చెప్పారు. ఇంతటి విపత్తుకు కారణాలను కూడా సమగ్ర అధ్యయనంతో ప్రజలకు చెబుదాం. శ్రీ మనోహర్ గారు పర్యటించి నివేదిక అందచేసిన తరవాత ప్రభావిత ప్రాంతాల్లో స్వయంగా పర్యటిస్తాను. చేతికి వచ్చిన పంట నీటి పాలై... పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడం బాధాకరం. అలాగే ఈ వరదల్లో బాధిత ప్రజలు తమ ఆస్తులను, ఎన్నో విలువైన డాక్యుమెంట్లను కోల్పోయారు. ఈ కష్టకాలంలో ప్రజలకు అండగా ఉందాం. నష్టపోయిన వారికి బాసటగా నిలబడదాం" అన్నారు.

***ప్రజలను అప్రమత్తం చేయడంలో.. ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం - శ్రీ నాదెండ్ల మనోహర్**

ప్రకృతి విపత్తు మూలంగా రాయలసీమలో 1600 గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయి... 6.52 లక్షల ఎకరాల మేర పంటలు కోల్పోయారని పార్టీ పి.ఎ.సి.చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఈ కష్టం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ "ప్రాజెక్టుల పరిస్థితి బాగోలేదు... వరద ముంపు ఉందని ఆందోళనలో ఉన్న వారిని అప్రమత్తం చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోంది. విపత్తు సమయంలో అప్రమత్తం చేసి, కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి నిరంతరం సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలి. ఈ విషయంలో ప్రభుత్వం తన బాధ్యత చేపట్టలేదు. బాధిత ప్రజలను ఆదుకోవడంలో వైఫల్యం కనిపిస్తోంది. కడప జిల్లాలో రైతాంగం సర్వం కోల్పోయింది. పంటలు, పశు సంపద దెబ్బ తింది. ప్రభుత్వం చెబుతున్న లెక్కల కంటే ఎక్కువగానే నష్టం ఉంది. జనసేన నాయకులు, శ్రేణులు నష్టం జరిగిన ప్రాంతాల్లో పర్యటిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పార్టీ అధ్యక్షుల ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు భరోసాగా నిలుస్తాం" అన్నారు. జనసేన పార్టీ నేతలు శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, డా.పి.హరిప్రసాద్, శ్రీ కిరణ్ రాయల్, శ్రీ తాతంశెట్టి నాగేంద్ర, డా.బోనాసి వెంకటసుబ్బయ్య, శ్రీ ముకరం చాంద్, శ్రీ సుంకర శ్రీనివాస్, శ్రీ టి.సి.వరుణ్ తమ ప్రాంతాల్లో చోటు చేసుకున్న జల ప్రళయం, నష్టం, ప్రజల బాధలను తెలియచేశారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 22 నవంబర్ 2021

ప్రభుత్వానికి ఇంగిత జ్ఞానం ఉందా...?

-జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ఏపీ ప్రభుత్వం పైన మరోసారి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏపీ ప్రభుత్వం అందరికీ అందుబాటులో ఇసుక అంటూ పత్రికల్లో ప్రముఖంగా ప్రకటనలు ఇచ్చింది. పత్రికల్లో ఫుల్ పేజీ యాడ్స్ జారీ చేసింది. నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక ఇస్తామని అందులో పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ నియోజకవర్గాల వారీగానూ వివరించింది. ఈ ప్రకటనలు జారీ పైన జనసేన అధినేత స్పందించారు. వరదల భీభత్సం ఒక వైపు రాష్ట్రాన్ని కుదిపేస్తుంటే..ప్రజల ఇళ్లు- వాకిల్లు, పశునష్టం, పచ్చటి- పొలాల్లో ఇసుక మేట వేసి ఏడుస్తుంటే, ఇలాంటి సమయంలో వైసీపీ ప్రభుత్వం ఇసుక అమ్ముతాం అంటూ ప్రకటనలు ఇస్తున్నారు. అసలు ఈ ప్రభుత్వానికి ఇంగిత జ్ఞానం ఉందా అని నిలదీసారు. అయితే ప్రభుత్వము ఈ ప్రకటనల్లో బ్లాక్ మార్కెంట్ జరగకూడదనే ఉద్దేశంతో ఈ ప్రకటన ఇస్తున్నట్లు పేర్కొంది. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ఇంత భారీ ప్రకటనలు ఇవ్వటం పైన పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గతంలో పెట్రో ఉత్పత్తుల ధరలు.. వ్యాట్ తగ్గింపు అంశంలోనూ ప్రభుత్వం ఇదే విధంగా పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చింది. ఇక ఇప్పుడు పవన్ కళ్యాణ్ ప్రశ్నించటం పైన ప్రభుత్వం ఏ రకంగా స్పందిస్తుందో చూడాలి.

ముంపు ప్రాంతాల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పొట్లాలు పంపిణీ చేసిన వీరమహిళ

శతఘ్ని న్యూస్: శ్రీ పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో మోకాలి లోతు నీళ్ళల్లో బరువును మోస్తూ తిరుపతి చుట్టుప్రక్కల వరద ప్రాంతాల్లో పర్యటించి ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం పొట్లాలు పంపిణీ చేసిన వీరమహిళ- చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీమతి కీర్తన. ఈ కార్యక్రమంలో స్థానిక జనసైనికులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రెస్ మీట్

శతఘ్ని న్యూస్: దుర్మార్గులు ఏవిధంగా ఉంటారో వైసీపీ ఎమ్మెల్యేలను చూస్తుంటే తెలుస్తుంది. నష్టపరిహారం ఎంత జరిగిందని ప్రభుత్వం వద్ద ఆధారాలు లేవు. వరదల్లో ఇబ్బందులు పడుతున్న వారికి కనీసం ఆహారం ప్రభుత్వం అందించడం లేదు. ప్రజల కోసం పని చేయలేని ప్రజా ప్రతినిధులు రాజీనామాలు చేయాలి. ప్రాణ నష్టం పంట నష్టం మూగ జీవాలు నష్ట పోయిన వారిని పవన్ కళ్యాణ్ పరామర్శిస్తారు. పంట నష్ట పరిహారంలో రాజకీయాలు మాట్లాడకుండా రైతులకు న్యాయం చేయాలి. అధికారులు పంట నష్టం ఏవిధంగా వాటిల్లిందో ఇంతవరకు లెక్కలు లేవు. ప్రభుత్వం పంట నష్ట పోయిన రైతులకు తక్షణ సహాయం అందించాలి. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సెక్రెటరీ శ్రీ నయబ్ కమల్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తేనెపుట్ గ్రామంలో పర్యటించిన జనసేన

శతఘ్ని న్యూస్: అరకు నియోజకవర్గం, అనంతగిరి మండలం అనంతగిరి పంచాయతీ పరిధిలోగల తేనెపుట్ గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు చిట్టాం మురళి ఆధ్వర్యంలో తేనెపుట్ గ్రామంలో పర్యటించిన జనసేన పార్టీ బృందం అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు పార్లమెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొనేడి లక్ష్మణ్ రావు డుంబ్రిగుడ మండల జెడ్పిటిసి అభ్యర్థి చిన్న బాబు కాలినడకన వాగులు వంకలు దాటుతూ పులుసు మామిడి గ్రామం నుండి తేనెపుట్ చేరుకుని గ్రామస్థులతో సమావేశమయ్యారు.

మాదాల శ్రీరాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ

* తేనెపుట్ గ్రామం లో రోడ్డు లేదు అనంత గిరి నుండి 8 కిలోమీటర్లు నడుచుకుంటూ గ్రామం చేరుకోవాలి.
* స్కూల్ బిల్డింగ్ లేదు చదువుకోవడానికి 2 కిలో మీటర్లు దూరం నడుచుకుంటూ వెళ్ళాలి కొండలు దాటుకుంటూ దట్టమైన అడవిలో నుండి వెళ్లాలి.
* మంచి నీటి సమస్య గ్రామంలో తీవ్రంగా ఉంది.
* అనారోగ్య సమస్య వస్తే డోలి మోత తప్ప వేరేమార్గం లేదు.
* గ్రామ వాలంటీర్ గ్రామానికి రావడం లేదు.
* పింఛన్ ఇవ్వడానికి కుడా గ్రామంలో రావడం లేదు 2 కిలోమీటర్ల దూరంలో పిలిపించి ఇస్తున్నారు.
* గ్రామంలో ప్రభుత్వం ఇచ్చన ఇందిరమ్మ ఇల్లు గాని NTR ఇల్లు గానీ ఒక్కటి కుడా లేదు కానీ గ్రామస్థుల అందరి పేర్లు మీద ఇల్లు ఉన్నాయి.
* గ్రామస్థుల పేర్లు మీద ఎవరు ఇల్లు కట్టించారో తెలియదు.
* కొండల్లో పండించిన జొన్న చేను చోడి పంట చేతికొచ్చే సమయంలో వర్షం రావడంతో తీవ్రంగా నష్టపోయారు.
* పంటను పరిశీలించడం జరిగింది ప్రభుత్వమే ఆదుకోవాలి.
* స్కూల్ కి దూరమైన పిల్లలు మాకు స్కూల్ కావాలని చెపుతున్నారు.

స్కూల్ బిల్డింగ్ లేదు చదువుకు దూరమైన పిల్లలకు వాలంటీర్ ఏర్పాటు చేయాలి గ్రామంలో రోడ్డు వెయ్యాలి. పింఛన్ గ్రామంలోనె ఇవ్వాలి రేషన్ బియ్యం కుడా పులుసు మామిడిలో ఇవ్వాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామస్థుల సమస్యలు తీర్చాలని ఈ సందర్భముగ జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఏళ్లు గడుస్తున్న గిరిజన బ్రతుకులు మారడం లేదు అని ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేసిన జనసెన పార్టీ నేత మాదాలా శ్రీరాములు కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు.

అధికారం కోసం ముద్దుల యాత్ర, ప్రజలు కష్టాల్లో ఉంటే విహంగ యాత్ర: మలికిపురం ఎంపీపీ

శతఘ్ని న్యూస్: రాయలసీమ ప్రాంతంలో ఎప్పుడు లేనంతగా రికార్డు స్థాయిలో వరద ప్రవాహం వచ్చిందని నిపుణులు చెబుతున్నారు. ఆస్తి నష్టం, పశు నష్టం, విలువైన వస్తువులు, వాహనాలు, వ్యవసాయ సామాగ్రి నష్టం తీవ్ర స్థాయిలో జరిగింది. ఇంత విలయతాండవం జరిగిన కూడా ప్రభుత్వం ఏమాత్రం కూడా పట్టించుకోకపోవటం, ప్రజలను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వ వైఫల్యం కనపడుతుంది. ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ రెడ్డి మాత్రం అధికారం కోసం ముద్దుల యాత్ర చేసి, ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు హెలికాప్టర్ యాత్ర చేస్తున్నారు. జనసేన నాయకులు, శ్రేణులు నష్టం జరిగిన ప్రాంతాల్లో పర్యటిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పార్టీ అధ్యక్షుల ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు భరోసాగా నిలుస్తాం. కానీ వైసీపీ నాయకులు మాత్రం అసెంబ్లీలో కొట్టుకోవటం లో బిజీగా ఉన్నారు. తక్షణమే వరద సహాయ చర్యలు చెప్పటి, రాయలసీమకి వరద సహాయం అందించాలని రాజోలు నియోజకవర్గం మలికిపురం మండల ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన జనసేన

శతఘ్ని న్యూస్: వరదల కారణంగా దెబ్బతిన్న మర్రిపాడు మండలం, శెట్టి సముద్రం గ్రామం, హరిజన వాడలో భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇళ్లను పరిశీలించి, పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన, జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జి నలిశెట్టి శ్రీధర్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాల్లో ఉండే సామాన్య జనసైనికుడు చేసే కార్యక్రమాలను సైతం బాహ్యప్రపంచానికి తెలియజేయడానికి మరియు వారి గళాన్ని వినిపించడానికి మీ ముందుకు వచ్చింది శతఘ్ని న్యూస్. కావున మీ అందరూ జనసైనికులు చేసే కార్యక్రమాలను మా వాట్సప్ నంబర్ కు పంపించండి. మీరు పంపించే కార్యక్రమాలను మా వెబ్ సైట్, ఈ-పేపర్ మరియు ఛానల్ లో ప్రచురించడం జరుగుతుంది.

మా వాట్సప్ నంబర్: 9391115789

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 22 నవంబర్ 2021

ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలి – శ్రీమతి వినుత కోటా

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, 10 రోజులుగా బారీ వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలను పరామర్శించి, వారి సమస్యలు తెలుసుకోవడానికి ఈరోజు జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణంలోని MM వాడ ప్రాంతంలో పర్యటించడం జరిగింది. MM వాడ ప్రజల కష్టాలు వర్ణనాతీతం. వారం రోజులుగా పడుతున్న వర్షాలకు పైన ప్రాంతంలోని నీరు మొత్తం లోతట్టు ప్రాంతం అయిన MM వాడను ముంచెత్తాయి. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహకారం వారికి అందించలేదు. రోజు వారీ కూలికి వెళ్తే కానీ పూట గడవని అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే డ్రైనేజీ కాలువలు లేక అపరిశుభ్రం మురికి వాడలా ఉంటుంది, అలాంటిది వర్షం ఇన్ని రోజులు పడుతుంటే అన్ని ఇళ్ళలోకి పట్టణంలోని డ్రైనేజీ నీళ్ళు వచ్చి చేరాయని మహిళలు ఆవేదన, భాధను వ్యక్తం చేశారు. స్ట్రీట్ లైట్స్ కూడా లేక కుగ్రామాన్ని తలపించేలా మునిసిపాలిటీలోని వార్డు ఉండడం దురదృష్టకరం. ఈ సందర్భంగా శ్రీమతి వినుత ప్రజలకు అండగా నిలబడతామని ఈ సమస్యలను వెంటనే మునిసిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ తెలియజేస్తామని, వెంటనే ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, ఆ ప్రాంతంలో డ్రైనేజీని శుభ్రపరచాలని కమిషనర్ ని డిమాండ్ చేశారు.

కష్టాలలో ఉన్న ప్రజలకు అండగా "జనసేన"

శతఘ్ని న్యూస్: తిరుపతి, వరద ముంపు ప్రాంతాలలో బాధిత కుటుంబాలకు ఆహార పొట్లాలను పంచుతూ ప్రజలకు అండగా నిలిచిన జనసేన నాయకులు రాజేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో సుమారు 1000 మందికి పైగా పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇన్చార్జి కిరణ్ రాయల్, రాజారెడ్డి, సుమన్, మనోజ్, మునుస్వామి, రాజేష్ నాయక్, సాయిదేవ్ యాదవ్, హేమంత్, బాలాజీ, కిరణ్ మరియు జనసేన నాయకులు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చెయ్యకపోతే పోరాటం తప్పదు

శతఘ్ని న్యూస్: విజయనగరం జిల్లా, సీతానగరం మండలం లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ వద్ద బకాయిలు చెల్లించాలని రైతులు చేస్తున్న రిలే నిరాహారదీక్షకు జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీ బాబు పాలూరు మరియు జనసేన నాయకులు సంఘీభావంగా వారికి అండగా నిలబడి మద్దతు తెలపడం జరిగింది, ప్రభుత్వం ప్రకటించిన తేదీలోగా రైతులకు న్యాయం చెయ్యకపోతే జనసేన పార్టీ తరపున పోరాటం తప్పదు అని అదే విధంగా చుట్టు పక్కల ప్రాంతాలలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలలో క్రస్సింగ్ ప్రక్రియ మొదలు పెట్టారు కానీ లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీలో ఆ ప్రక్రియ సూన్యం, ఇప్పటికే పంట వేసి వేచి చూస్తున్న రైతులు పరిస్థితి ఏంటి దీనికి ఫ్యాక్టరీ యాజమాన్యం మరియు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

రాష్ట్ర రెల్లి యువజన నాయకులు సోమి ఉదయ్ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీ

శతఘ్ని న్యూస్: గుంటూరులోని ఆరండల్ పేటలోని రెండో లైన్ లో జరుగుతున్న రాష్ట్ర రెల్లి నాయకుల సమావేశానికి మద్దతుగా జరిగిన భారీ ర్యాలీ. రాష్ట్ర రెల్లి యువజన నాయకులు సోమి ఉదయ్ ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీ.

మత్స్యకారులను సన్మానించిన జనసేన

శతఘ్ని న్యూస్: మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కైకలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో కోరుకొల్లు మరియు ఆవకురు గ్రామాల్లో మత్స్యకార పెద్దలకు పూల దండలు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి కోరుకొల్లు గ్రామ సర్పంచ్ బట్టులీల కనకదుర్గ, మామిడిశెట్టి రాము, చెన్నంశెట్టి చిన్న, కేసిరెడ్డి రాజేష్, రవి తేజ, విన్నకోట కృష్ణ, బట్టు మహేష్ మత్స్యకార సంఘ పెద్దలు వీరమహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 22 నవంబర్ 2021

వట్రపాలెం గ్రామంలో పర్యటించిన జనసేన

శతఘ్ని న్యూస్: సూళ్లూరుపేట మండలం వట్రపాలెం గ్రామంలో పర్యటించిన జనసేన పార్టీ నెల్లూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బురకాల లీలా మోహన్

సూళ్లూరుపేట మండలం వట్రపాలెం గ్రామంలోని వరద ముప్పుతో ఇబ్బందు పడుతున్న ప్రజలను ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుకోవడం జరిగింది వారు ప్రధానమగా ఎదుర్కొంటున్న సమస్యలు

1. నియోజకవర్గంలో వరద ముంపు ప్రాంతంలో ఈ ప్రాంతం మొదటి స్థానం
2. వట్రపాలెం ఇంటి పట్టాలు ఇచ్చినప్పటి నుండి ఎటువంటి వసతులు లేని ప్రాంతం కూడా ఇదే.
3. వరద ముప్పు ఉన్నప్పుడు ఈ గ్రామనికి ఏ సహాయం అందలేదు.
4. దాదాపు 10 సంవత్సరాలు నుండి రహదారులు కూడా లేవు.

ఏ గవర్నమెంట్ అధికారి, నాయకులు కానీ పట్టించుకోలేదు అని ఆ గ్రామంలోని ప్రజలు సూళ్లూరుపేట నియోజకవర్గం యువ నాయకులు బురకాల లీలా మోహన్ కి చెప్పడం జరిగింది. వారు వెంటనే స్పందించి ఈ సమస్యలన్నిటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి సహాయం అందే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసైనికులు పుల్లయ్య, వెంకీ, మురళి, రఫీ, సన్నీ పాల్గొనడం జరిగింది.

ఆర్థిక సహాయం చేసిన బొర్రమాంబ ఉప్పర కాలనీ జనసైనికులు మరియు జీవీఎంసీ 85 వార్డ్ ఇంచార్జ్ శ్రీ గవర సోమశేఖరరావు

శతఘ్ని న్యూస్: తేదీ 21 నవంబర్ 2021 న గత కొంతకాలంగా వింత వ్యాధి వలన బరువు తగ్గుతూ 56 కేజీలు నుంచి 36 కేజీలకు వచ్చి నీరసించి పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేద అయిన చట్టివాని పాలెం వాస్తవ్యులు ప్రస్తుతం మంగళ పాలెం జే ఎన్ యు ఆర్ ఎం కాలనీలో అద్దెకు నివసిస్తున్న శ్రీ నాగేష్ కుటుంబానికి బొర్రమాంబ ఉప్పర కాలనీ జనసైనికులు తరపున జనసేన పార్టీ జీవీఎంసీ 85వ వార్డ్ ఇంచార్జ్ శ్రీ గవర సోమశేఖరరావు చేతుల మీదుగా ఋ.15000/- రూపాయలు నగదును మరియు ఒక నెలకు సరిపడా రేషన్ ఇవ్వడం జరిగింది. ప్రతి నెల ఆ కుటుంబానికి రేషన్ ఇచ్చి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొర్రమాంబ ఉప్పర కాలనీ జనసేన నాయకులు శ్రీ మాధవ్, శ్రీ రమణ, హరి, విజయ, లక్ష్మణ, వంశీ, రాము, బాలాజీ, దిషేత్, దేముడు, నాయుడు, చరణ్, హరి కృష్ణ, కిషోర్, శివ, రమేష్ మరియు ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

యువక్రీడాకారుని ప్రోత్సహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన

శతఘ్ని న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం, అశ్వాపురం మండలం, మిట్టగూడెం గ్రామానికి చెందిన "బానోతు అజయ్" అనే గిరిజన యువ క్రీడాకారుడు స్వయం కృషితో షార్ట్ పుట్ గేమ్ లో నేషనల్ లెవల్లో గతంలో మంచి ప్రతిభను కనబరిచాడు. ది 25-11-2021 నుండి ది 29-11-2021వరకు గోవాలో నిర్వహిస్తున్న షార్ట్ పుట్ జాతీయ స్థాయిలో పాల్గొనటానికి ఆర్థిక స్తోమత లేని కారణం వలన పాల్గొనలేక పోతున్నానని ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ యువజన విభాగానికి తెలియజేయడం జరిగింది. సహృదయంతో స్పందించిన జనసేన పార్టీ తెలంగాణ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వంగా లక్ష్మణ్ ఆదేశాలనుసారం ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీ దేగల రామచంద్రరావు ఆదేశాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన పార్టీ యువజన విభాగం కమిటీ ఆధ్వర్యంలో శ్రీ భానోత్ రాంబాబు ప్రయాణ ఖర్చులు గాను 15 వేల రూపాయలు ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా యువజన అధ్యక్షులు శ్రీ దేగల రామచంద్రరావు మరియు ప్రధాన కార్యదర్శి మెడ బోయిన కార్తీక్ యువజన విభాగం వైస్ ప్రెసిడెంట యాసంనేని అజయ్ కృష్ణ, మిరియాల శివాజీ, బాకీ సునీల్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట్ల రామకృష్ణ, మైలవరపు మణికంఠ, సెక్రటరీ మార్గం సందీప్, గరిక రాంబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గుండ్ల పవన్ కళ్యాణ్, కంభంపాటి నాగసాయి, సారధి ప్రదీప్, రాకేష్, తెనాలి దినేష్, పసుపులేటి కిషోర్ నాయుడు, గుంత సత్యనారాయణ, లింగాల పుల్లారావు, బానోత్ జగ్గారావు, గోవిందా అన్వేష్, లకావత్ రమేష్ ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన కార్యకర్తలు వీరమహిళలు పాల్గొనడం జరిగింది.

మహిళలకు రక్షణతో కూడిన భవిష్యత్తు జనసేనపార్టీ ద్వారా మాత్రమే సాధ్యం...!

శతఘ్ని న్యూస్: జరిగిన ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎంపీటీసీ అభ్యర్థి గెలుపు కోసం తన వంతుగా శ్రమించిన జనసేనాని తల్లి పేరు పెట్టుకున్న వీరమహిళ శ్రీమతి అంజనాదేవి రావూరి రాబోవు కాలంలో జనాసేన పార్టీ మహిళల భవిష్యత్తు కోసం పెద్దపీట వేస్తుందని ఆమె అన్నారు. అధినేత ఆశయాలు, సేనాని మీద నమ్మకంతో ధైర్యంగా ప్రజా క్షేత్రంలోకి ప్రత్యక్షంగా వచ్చానని మరియు గత టిడిపి పాలకులు, ఇప్పటి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. ఈ నెల 16న జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపు వీర మహిళల సమిష్టి గెలుపని అన్నారు.

రాష్ట్రానికి ఆశాదీపం, తిరుగులేని నాయకుడు జనసేనానే

శతఘ్ని న్యూస్: జన సైనికులారా!

మీరంతా ఐకమత్య బలంతో అన్ని వర్గాలను మరింత ఆదరించండి!

అందరితో కలిసి మెలిసి ప్రయాణం చేయండి!

సమయం లేదు మిత్రమా!

జనసేనానికి అండగా నిలబడదాం.. తిరుగులేని నాయకుడుగా గెలిపిద్దాం!

రాబోయే భవిష్యత్ భావితరాలకు, ఒక అన్నగా, ఒక అండగా, రాష్ట్ర ప్రజలకు పెద్దన్నగా జనసేనాని మాత్రమే ఈ రాష్ట్రాన్ని రక్షించగలడు!

తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట నియోజకవర్గంలోని, జనసేన పార్టీ నాయకత్వం చాలా పటిష్టమైన స్థితిలో రోజురోజుకు అందరి అంచనాలను దాటి, అన్ని వర్గాలవారిని ఆదరిస్తూ, అన్ని కులాలు, మతాల వారితో కలిసి ప్రయాణం చేస్తున్న కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ నాయకత్వం చాలా గొప్పగా, ఎంతో బలంగా ఉన్నదని, కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో పలు గ్రామాలలో ప్రజలు ఇప్పటికే ఒక ఆలోచనలో, జనసేనానికి మద్దతుగా పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారని, ఏ కష్టం వచ్చినా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే మొట్టమొదట వ్యక్తిగా బండారు శ్రీనివాస్ నాయకత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని, నియోజకవర్గంలో జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు ఎంతో ఐకమత్యంతో నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ నాయకత్వంలో ఏకతాటిపై నడుస్తున్నారని, ఈ సందర్భంగా ప్రముఖ శెట్టిబలిజ బిసి నాయకులు, జనసేన పార్టీ సేవాదళ్ వ్యవస్థాపక నాయకులు రాయుడు లక్ష్మణరావు తెలియజేస్తూ, ప్రతి గ్రామంలోనూ శెట్టి బలిజ, బీసీ సోదరులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి జనసేనానికి అండగా మేము సైతమని ఖచ్చితంగా నిరూపిస్తానని, కుల, మతాలు లేని నాయకుడు, పేదల పెన్నిధి, నీతిమంతుడు, నిజాయితీపరుడు, అవినీతి మచ్చలేని నాయకుడు, మానవతావాది సేవాతత్పరుడు, కష్టాల్లో ఉన్నవారికి కన్నీళ్లు తుడవ గలిగే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ వారిని గెలిపించాల్సిన అవసరం, కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని, కుళ్ళు, కుట్రలు, కుతంత్రాలు, కుల రాజకీయాలు పోవాలంటే జనసేనానిని ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ గెలిపించాలని, గెలిపించి తీరాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు.

మారుమూల గ్రామాల్లో ఉండే సామాన్య జనసైనికుడు చేసే కార్యక్రమాలను సైతం బాహ్యప్రపంచానికి తెలియజేయడానికి మరియు వారి గళాన్ని వినిపించడానికి మీ ముందుకు వచ్చింది శతఘ్ని న్యూస్. కావున మీ అందరూ జనసైనికులు చేసే కార్యక్రమాలను మా వాట్సప్ నంబర్ కు పంపించండి. మీరు పంపించే కార్యక్రమాలను మా వెబ్ సైట్, ఈ-పేపర్ మరియు ఛానల్ లో ప్రచురించడం జరుగుతుంది. మా వాట్సప్ నంబర్: 9391115789

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

సోమవారం, 22 నవంబర్ 2021

మత్స్యకారుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి

శతఘ్ని న్యూస్: **జనసేనపార్టీ మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి -పాక్కింగారి రాజు**
ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులందరికీ శుభాకాంక్షలు. మత్స్యరంగంలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అగ్రగామిగా నిలిపాలంటే మత్స్యరంగ అభివృద్ధితో పాటు మత్స్యకారులలో పేదరిక నిర్మూలనకు ఎంతో కృషి చేయాలి. ఏపీలో 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది, మత్స్యకారుల జీవితాలు దయనీయ స్థితిలో ఉన్నాయి. సరైన సౌకర్యాలు లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సివస్తుంది. పెద్ద సముద్రం ఉన్నా అవసరమైన ఫిషింగ్ హార్బర్లు లేవు. దేశంలోనే సముద్ర తీర ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2వ స్థానంలో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా వేట నిషేధ సమయంలో ఆదాయం కోల్పోయిన ప్రతి మత్స్యకార కుటుంబాన్ని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.
పెట్రోలియం కార్పొరేషన్ కార్యకలాపాల ఫలితంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవల్సిన ఆవశ్యకత ప్రభుత్వంపై ఉంది. వేట నిషేధ కాలంలో పరిహారం పెంచాలి. మహిళా మత్స్య కారుల అభివృద్ధికై ఆర్థిక భరోసా కల్పించాలి. వేటకెళ్లి తిరిగిరాని మత్స్యకారుల కుటుంబాలకు పరిహారం పెంచడంతోపాటు వారికి అండగా ప్రభుత్వం పరిహారం సత్వరమే అందేలా చూడాలి. మత్స్యకారులకు అండగా ఆదరణ పథకాన్ని తేవాలి. మత్స్యకారుల గృహనిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించాలి. మత్స్యకారుల సంక్షేమానికి భారీగా బడ్జెట్ పెంచాలని కోరుతున్నాము. ఎస్టీల్లో చేర్చాలన్న మత్స్యకారుల డిమాండును నెరవేర్చే కృషి చేయాలి. ప్రస్తుత ప్రభుత్వం మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని జనసేనపార్టీ మత్స్యకార వికాస విభాగం తరుపున డిమాండ్ చేస్తున్నానని జనసేనపార్టీ మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి పొక్కింగారి రాజు తెలిపారు.

మహిళా సాధికారత జనాసేనానితోనే సాధ్యం

శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గంలో జనసేన ఆవిర్భావం నుండి పార్టీ సిద్ధాంతాలు మరియు జనసేనాని సిద్ధాంతాలు నచ్చి జనబాట కార్యక్రమంలో చూరుకుగా పాల్గొని తన మాటలతో మహిళలను, విద్యార్థినులను ప్రభావితం చేసిన వీర మహిళ ఉలిశెట్టి అన్నపూర్ణ ఇటీవలే జరిగిన ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలను వీరమహిళల విజయంగా అభివర్ణించారు. హోరున వర్షాన్ని సైతం లెక్క చేయక వీర మహిళలు సమిష్టిగా చేసిన ఎన్నికల ప్రచారాన్ని ఆమె కొనియాడారు నియోజకవర్గంలో మహిళలు, యువతులు, వృద్దులు జనసేన పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు.

ఉపసర్పంచ్ కు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ మరియు ఎంపిటిసి

శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం, కాట్రేనిపాడు ఉపసర్పంచ్ గా ఎన్నికైన శ్రీ పోతుల నాగార్జునకి సర్పంచ్ అడబాల శ్రీనివాస్ మరియు కాట్రేనిపాడు ఎంపిటిసి అడబాల శ్రీను హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

వరదల వలన నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వము ఆదుకోవాలి : జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు

శతఘ్ని న్యూస్: పొన్నూరు నియోజకవర్గంలో చేబ్రోలు మండలం, పొన్నూరు మండలంలో వరదల వలన నష్టపోయిన వరి రైతులను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు గారు పరామర్శించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే అధికారులను నియమించి నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరానికి కనీసం నలభై వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ వరదలు వలన పంటపొలాలు తీవ్రంగా నష్టపోయి రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా తయారు అయ్యింది. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అండగా ఉంటామని భరోసా ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గత సంవత్సరం కూడా పాతిక వేల రూపాయలు కౌలు రైతులు నష్టపోయారు. పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక పెట్టుబడి అధికంగా ఉంటుంది కాబట్టి వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంది. అలాంటి కౌలు రైతులను ఆదుకోవాలని లేకపోతే ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు దాపురిస్తాయని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య, కార్యదర్శి నక్కల వంశీకృష్ణ, కొప్పుల కిరణ్, మేకల రామయ్య, తాళ్ళూరిఅప్పారావు, చేబ్రోలు మండల నాయకులు చందు శ్రీరాములు, నారిశెట్టి కృష్ణయ్య,పెదకాకాని మండలం అధ్యక్షులు వీరెళ్ళవెంకటేశ్వరరావు, నాగబాబు, శేఖర్, జనసేన నాయకులు కొండూరి కిషోర్ కుమార్, శిఖాబాలు, చింతారేణుకారాజు, యడ్ల నాగమల్లేశ్వరరావు, మాదాసు శేఖర్, దళవాయి భార్గవ్ రామ్, నాగిశెట్టి సుబ్బారావు, చేబ్రోలు, పొన్నూరు, జనసేన సైనికులు, మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

వరద ముంపు గ్రామాలలో నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన చంద్రగిరి నియోజకవర్గ జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని రెడ్డివారిపల్లె ఎస్ టి కాలనీ యందు, చంద్రగిరి నియోజకవర్గం నివాసి, కంచర్ల శ్రీకాంత్ గారి పుట్టినరోజు సందర్భముగా, అతను కువైట్లో ఉద్యోగరీత్యా అక్కడే ఉన్నందున, వరదల వలన చాలా కుటుంబాలు దెబ్బతిని, ఆహార వసతులు సరిగా లేక, ఉండడానికి ఇల్లు లేక చాలా అవస్థలు పడుతున్న 40 కుటుంబాలకు నెలకు సరిపడా బియ్యము ఆహార వస్తువులు, కూరగాయలు, నగదుగా ₹100, రూపాయలు చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు శ్రీ పసుపులేటి హరిప్రసాద్ గారి సూచన మేరకు ఇక్కడికి వచ్చిన రామచంద్రనాయక్ వారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో చిత్తూరు జిల్లా జనసేన నాయకులు సీటు చింతకాయల కృష్ణ, జిల్లా జిల్లా సెక్రెటరీ శ్రీమతి బీగాల అరుణ, కలప రవి, పో టుకూరు ఆనంద్, షేక్ నజీర్, చంద్రగిరి జనసేన నాయకులు, చిన్నగొట్టిగల్లు యశ్వంత్, మురళి, సుబ్రహ్మణ్యం, పాకాల జనసేన నాయకులు, బాల గురప్ప, దామలచెరువు చరణ్, అవిలాల బాల, చంద్రగిరి నాగేంద్ర కుమార్, షేక్ బాషా, రెడ్డివారిపల్లె జనసైనికులు, మహిళలు పాల్గొన్నారు.